# బస్సొచ్చేదాకా

# ఫలం దక్కింది

—రాణీ మోహన్‌రావ్

'అయ్యా బాపూ భవనం'

అన్నమాట పూర్తవకుండానే అంత వరకూ ఏవో మాట్లాడుతున్న ఆ నల్గురూ ఆ వ్యక్తికి హడావుడిగా షేక్‌హేండ్లిచ్చేరు. ఆ వ్యక్తి సన్నగా రివట్లవున్నాడు. ఖద్దరు లాల్చీ - షరాయి చేత్లో ఓ లెదర్ బేగువున్నా ఆ వ్యక్తిని ఆదరంగా 'రండి సార్ మీకోసమే వెయిట్ చేస్తున్నం' అని అక్కడాగున్న టేక్సీలో ఎక్కించుకుని వెళ్ళిపోయేరు.

○ ● ○

మీటింగ్‌హాలు దీపాల కాంతులో వెల్గిపోతూంది.

జనంతో సందడిగావుంది. మీటింగ్ హాలు.

టేక్సీలోంచి దిగిన కవిగార్ని ఆహ్వానించేరు సభానిర్వాహకులు.

కార్యక్రమం ఆరంభమైంది.

సభాధ్యక్షులు భారవిగారు కుర్చీలోంచిలేచి మైకుముందు కొచ్చి సదస్యులారా ఈ దినం మనందరికే మహాపర్వదినం. ఏలననగా ప్రముఖ కవి శ్రీ శ్యామశ్రీగార్ని మన సాహితీ స్రవంతి తరపున సన్మానించడం ఆనందదాయకం శ్రీ శ్యామశ్రీగారూ చేసిన రచన్లు రాసి తక్కువైనా వాసి మాత్రం హెచ్చు ఆయన అతి తక్కువ కాలంలో ఎక్కువ పేరు పొందేరు ఆయన నిరాడంబర్లంటే ఆయనకు ఫోటో తీయించుకోవడం అంటే గిట్టదు. ఇన్ని రచన్లు చేసి ఇంత గ్రంధ సాంగులై అదే ఇన్ని గ్రంధాలు

ప్రచురించినా ఆయన ఫోటో ఏ దిన, వార పత్రికల్లో పడలేదు. అటువంటి మహోన్నత వ్యక్తి మన దేశంలో అరుదని... తన జీవిత చరిత్రంతా ఓ అరగంట వివరించి ఇప్పటికే కాలాతీతమైంది యింతట్లో నా ఉపన్యాసం ముగిస్తున్నా ' అని మైకును వదల్లేక వద ల్లేక వదిలి భారంగా కుర్చీలో కూలపడ్డారు సభాధ్యక్షులు శ్రీ భారవిగారు

ఆ తర్వాత సాహితీ ప్రసంతి కార్య దర్శి వేదిక ఎక్కి మైకును పట్టుకొని నమస్కారం—

నా పేరు పికాసో అంటే పిల్లా కామే శ్వర సోమయాజి ప్రఖ్యాత కవి శ్రీ శ్యామశ్రీ గార్ని సత్కరించే సందర్భంలో నేనో రెండు మాటలు చెప్పాలని మీముందు ముకుళిత హస్తాల్తో నిల్చున్నాను అని మొదలు పెట్టి - మధ్య మధ్య వస్తున్న నత్తిని ఆపు కుంటూ పావుగంట సేపు మాట్లాడి కవి గారి మెతికి పర్సుయిమ్మని ముఖ్య అతిధికి అందించగా ముఖ్య అతిధి వుపన్యాసం ఏం యివ్వకుండానే పర్సును శ్యామశ్రీగార్కి అందజేసేడు.

శ్యామశ్రీ మైకు ముందుకొచ్చి ' తను చెప్పవల్సిందేమీ లేదని తను చెప్పవల్సింది చెప్దామనుకున్నదీ అంతా అధ్యక్షులు - కార్య దర్శి చెప్పేరని కాబట్టి కృతజ్ఞతలే చెప్తు న్నానని ' చెప్పి కుర్చీలో కూర్చున్నాడు.

○ ● ○

సభముగిసిన తర్వాత శ్యామశ్రీగార్ని ఘనంగా వీడ్కోలిచ్చేరు. సాహితీ ప్రసంతి వారు కంగారు వెళ్లిన తర్వాత - ఓ టేక్సీ వచ్చి ఆగింది. అందులోంచి మధ్య వయ స్కుడు దిగేడు. అతని మొహంలో అలసట కన్పిస్తూంది.

' క్షమించాలి - దార్లో బస్సు చెడీ పోయింది- టేక్సీలో వచ్చేను

మీ పేరు ?'

' శ్యామశ్రీ '

ఆమాటలు విన్న కార్యకర్తల మొహా ల్లో కత్తి వేటుకు నెత్తురు చుక్క లేదు ఇంతకీ వీళ్లిద్దర్లో ఎవరు నిజమైన శ్యామశ్రీ యీ యన లేక ఇందాక పర్సందుకున్నాయనా ? ఎవరు అసలు ఎవరు నకలు ? అన్న సందే హం కార్యకర్తలకు కల్గింది.

ఐందేదోఐంది నన్ను రామానందం




పేట పోష్టాఫీసు దగ్గర విడుస్తారా' -అన్న శ్యామశ్రీ అభ్యర్ధన ఎవర్కీ విన్పించలేదు.

' బాగుంది చాలావాగుంది బాపూ భవనానికి దారెక్కడ ? అని నీవడగబోతూంటే నీమాట పూర్తవకుండానే నిన్ను తీసుకెళ్లి సన్మానించేరన్న మాట' అన్నాడు శ్యామశ్రీ తన మిత్రుడు రామ్మూర్తితో.

' నేను బాపూ భవనం దారెక్కడని అడిగేను వాళ్లు చూపిసామని దారితీసేరు. టేక్సీలో నాగురించి అడిగేరు, నా పేరు చెప్పేను నీ అసలు పేరు నా పేరు వొక్కటే అవటంవల్ల నువ్వే నేననుకుని నాకు ఘనంగా సన్మానం చేసేరు ' అన్నాడు మూర్తి.

' సాహితీ స్రవంతి సహాయ కార్యదర్శి శాస్త్రికి నన్ను బాగా తెల్సే ఆయన లేడా ?'

' ఆయన లాయర్‌గారేనా ?'

' ఆఁ - ఆయన పెద్దలాయర్‌గారే'

ఆయన ఎవరో బెయిలుమీద విడిపించడాన్కి పోలీసుస్టేషన్‌కి వెళ్ళేరట '

' అద్సరే ఏదోపర్సు 'యిచ్చేరట ? అదేం చేసేవింతకీనూ ?'

' అదా తీసుకున్నాను...నన్ను ' బాంబ్రిడ్ వే బార్ ' కి తీసికెళ్తే నీపర్సు యిచ్చేస్తా'

బాగుంది నా బదులు సన్మానం చేయించుకున్నందుకు— నువ్వే పార్టీ ఇప్పించాలి అన్నాడు శ్యామశ్రీ వుంఫ్ రామ్మూర్తి